09ATP27_09ATP27.qxd 12-03-2025 PM 10:51 Page 1



## విద్యా సామాగ్రిపై జాతీయ నాయకుల చిత్రపటాలు మాత్రమే ఉండేలా నిర్ణయం హర్షనీయం

**- బీజీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.మహేష్ బంజారా**

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త



విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో బీజీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.మహేష్ బంజారా (ఫైల్‌ఫోటో)

విద్యా సామాగ్రిపై జాతీయ నాయకుల చిత్రపటాలు తప్ప ఇతరుల చిత్రపటాలు ఉండకూడదని కొత్త విద్యా సంవత్సరంలో విద్యా సామాగ్రిపై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం ముద్రించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో ప్రకటించడం హర్షించదగ్గ విషయమని బీజీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.మహేష్ బంజారా అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గతంలో విద్యార్థులకు ఇచ్చే చిక్కీలతోపాటు పాల ప్యాకెట్లు, పుస్తకాలపైన జగన్ ఫోటో ముద్రించారని ప్రస్తుతం అటువంటి నిర్ణయానికి కూటమి ప్రభుత్వం స్వస్తి పలుకుతూ విద్యార్థుల్లో జాతీయ భావం సౌభ్రాతృత్వం, దేశభక్తిని నింపేలా బృహత్తరమైన ఆదర్శవంతమైన నిర్ణయాన్ని మంత్రి నారా లోకేష్ తీసుకున్నారని కొనియాడారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తూ ఆయన ముందుకెళుతున్నారన్నారు. గత ప్రభుత్వం బంజారాల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసి విద్యావ్యవస్థను చిన్నాభిన్నం చేయడం జరిగిందని బీఏఎస్ పథకాన్ని రద్దు చేశారని ప్రస్తుతం యువత పోరు పేరుతో కపట ప్రేమ చూపిస్తూ వైఎస్సార్‌సీపీ తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శరవేగంగా ముందుకెళుతున్నారని ఆయన కొనియాడారు.

## జై కిసాన్, నిస్వార్థ ఫౌండేషన్ సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ

**-ఎన్జీవోల సమ్మేళనంలో 'నేను సైబర్ స్మార్ట్ సిటిజన్' పోస్టర్ల ఆవిష్కరణ**



జిల్లా ఎస్పీ జగదీష్‌తో కలిసి నేను సైబర్ స్మార్ట్ సిటిజన్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జైకిసాన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్, రజనీకుమారి దంపతులు

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త

ఉరవకొండ కేంద్రంగా విశిష్ట సేవలందిస్తున్న జైకిసాన్ ఫౌండేషన్, నిస్వార్థ ఫౌండేషన్ సేవలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ కొనియాడారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని జిల్లా ఎస్పీ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం జిల్లా ఎస్పీ ఎన్జీవోల సమ్మేళనం నిర్వహించి జిల్లాలోని వివిధ



బంజారా ఫౌండేషన్ ఛైర్మెన్ కమల్‌సింగ్ రాథోడ్‌ను అభినందిస్తున్న ఎస్పీ

రంగాల్లో పనిచేస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు చేస్తున్న సామాజిక, పర్యావరణ చైతన్య కార్యక్రమాలను అడిగి సంస్థలు, వ్యక్తులను కార్యక్రమానికి అనుసంధాన కర్తగా ఉంటూ అందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చిన డిస్కవరీ అనంతపురం అధినేత అనీల్‌కుమార్‌ను అభినందించి వారితో కలిసి 'నేను సైబర్ స్మార్ట్ సిటిజన్' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జై కిసాన్, నిస్వార్థ ఫౌండేషన్ల సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా వారిని చైతన్య పర్చాలని కోరారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా, ప్రతిఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నాగమల్లి ఓబులేష్, సహాధ్యక్షులు రజనీకుమారి, నిస్వార్థ ఫౌండేషన్ ప్రతినిధి ముక్తం శ్రీనివాసులు పాల్గొన్నారు.

**బంజారా ఫౌండేషన్‌కు ఎస్పీ ప్రశంసలు :** బంజారా ఫౌండేషన్ సేవలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రశంసించారు. ఎన్జీవోల సమ్మేళనం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ఛైర్మెన్ కమల్‌సింగ్ రాథోడ్ ఒక చిన్న ఉద్యోగం చేస్తూ తనజీతంలో 30శాతాన్ని ప్రజాసేవకై, మహిళా సాధికారత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ఆర్థిక పురోగతి, మొక్కలు నాటడం, సంరక్షణ, కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా ఫౌండేషన్ సభ్యులు నరేష్‌నాయక్, గోవింద్‌నాయక్, శ్యామలబాయి తదితరులు పాల్గొన్నారు.

## షెక్షానుపల్లిలో వైభవంగా కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన

**-పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు అన్నదానం**

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త



షెక్షానుపల్లిలో కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న కురుబలు

మండల పరిధిలోని షెక్షానుపల్లిలో గ్రామంలో బుధవారం ప్రముఖ కవి, సంగీతకారుడు, తత్వవేత్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన కురుబ కులస్థుల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో భాగంగా మంగళవారం సాయంత్రం గ్రామోత్సవం జరిగింది. బుధవారం తెల్లవారుజామున వేద పండితులు ఓ.కె.పద్మనాభస్వామి, ఓ.కె.పవన్‌స్వామిల వేద మంత్రోశ్చరణల నడుమ కుల గురువు రేవణ సిద్దేశ్వరస్వామి సమక్షంలో కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన, ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఈ సందర్భంగా కురుబలు తమ కుల దైవాలైన బీరప్ప దేవుళ్ళను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామంతోపాటు చుట్టుప్రక్కల గ్రామానికి కురుబ కులస్థులు పెద్దఎత్తున హాజరుకాగా అన్నదాన కార్యక్రమం కొనసాగింది.

## సరస్వతి మాత ఆశీర్వాదం విద్యార్థులకు ఉండాలి

**- ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు**



సరస్వతి పూజా కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు

అగళి, మార్చి 12 ప్రభాతవార్త

అగళి ఉన్నత పాఠశాలలో బుధవారం సరస్వతి పూజా కార్యక్రమాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సరస్వతి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు మాట్లాడుతూ.. సంవత్సరంపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులకు బోధన చేశారని, విద్యార్థులు సైతం కష్టపడి చదువుకున్నారని, పరీక్షల్లో కష్టపడిన దానికి మంచి ఫలితాలు రావాలంటే కష్టపడి చదవడంతోపాటు సరస్వతి మాత ఆశీర్వాదం మెండుగా ఉండాలని ఉంటుందని ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు అన్నారు. సముద్ర మంత కష్టపడినా నీటి చుక్కంత అదృష్టం కూడా ఉండాలని, కష్టంతోపాటు అదృష్టం సరస్వతి ఆశీర్వాదాల వల్ల పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తారని హెచ్ఎం వరద రాజులు అన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి చిత్రపటాన్ని వివిధ రకాల పూలతో అలంకరించడంతోపాటు విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి సరస్వతి మాతపై పాటలు పాడటం, నృత్యాలు చేయడం ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు డెవప్‌మెంట్ కమిటీ సభ్యులు శ్యామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. పూజ అనంతరం సరస్వతి మాత ప్రసాదాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వీకరించారు.

## నేటి నుంచి ఉచిత వినికిడి మిషన్లకు పరీక్షలు

రామగిరి, మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రామగిరిలో నేటి నుంచి మూడు రోజులపాటు దీన్‌దాయల్ శ్రవణ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా వినికిడి యంత్రాల పంపిణీ కోసం క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని పరిటాల క్యాంప్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. రామగిరిలోని పరిటాల రవీంద్ర ఆడిటోరియల్‌లో మూడు రోజులపాటు ఉచిత క్యాంప్ నిర్వహజంచి వినికిడి సమస్య ఉన్నవారికి క్యాంప్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వినికిడి యంత్రాలు అందించడం జరుగుతుందన్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన వారు అర్హులన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌ల చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందన్నారు.

## గ్రాండ్ టెస్ట్‌లో విద్యార్థిని ప్రతిభ

అగళి, మార్చి 12 ప్రభాతవార్త



బహుమతి అందజేస్తున్న ఎం.ఈ.ఓ

10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే ముందు ఉపాధ్యాయులు, విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తారు. అందులో భాగంగా మధూడి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న చందన మ్యాథ్స్ గ్రాండ్ టెస్ట్‌లో 100/100 మార్కులు సాధించి తన ప్రతిభను చాటడంతో ఆ విద్యార్థినిని ఉపాధ్యాయులు, ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు అభినందించడంతో 100/100 శాతం మార్కులు సాధించిన సదరు విద్యార్థినికి ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు, ప్రధానోపాధ్యాయులు దాసప్ప అందజేశారు.

## నాటుసారా నిర్మూలన అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారులు

బెలుగుప్ప, మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎరతాత దేవాలయం, బెలుగుప్ప తాండాలో కూడా నాటుసారా నిర్మూలన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచు సాలిబాయి, ఎక్సైజ్ ఎఇఎస్‌లు శ్రీరాములు, రేవతి సుబ్రహ్మణ్యం, ఎక్సైజ్ సిఐలు జనార్ధన్‌రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు. తరిమెల రాజా టీం నాటుసారాపై డప్పులతో పాటలు పాడుతూ వచ్చిన వారికి నాటుసారాపై కొన్ని విషయాలు కూడా తెలియజేశారు. అందులో భాగంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ.. నాటుసారా, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తుపదార్థాలు వాడకుండా అరికట్టాలని వారికి తెలియజేశారు.



ఇలాంటివి వాడకం వల్ల ఆరోగ్యం అనారోగ్యంగా మారుతుందని వారికి తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం అందించే పథకాలపై కూడా అవగాహన కలి్పంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆంజినేయులు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ బ్లూమ్ వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఏజీయం సుబ్బారెడ్డి ఆదేశాల మేకు బుధవారం ఫ్యామిలీ బ్లూమ్ ప్రోగ్రాం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పిలిప్‌కుమార్ మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల క్రిందట తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడిపేవారని, ప్రస్తుత నాగరికత దినాలలో పని ఒత్తిడి భారం వలన తల్లిదండ్రులు తమ యొక్క కుటుంబంతో పిల్లలతో ఎక్కువ సమయం గడపలేకపోతురని, మరీ ముఖ్యంగా సెల్‌ఫోన్ వాడకం వల్ల కుటుంబాల మధ్య అనుబంధం తగ్గిపోతుందని, తల్లిదండ్రులకు పని ఒత్తిడి భారం ఎంత ఉన్నప్పటికి కుటుంబానికి సమయం కేటాయించాలని, ఈ విధంగా తల్లిదండ్రుల యొక్క బాధ్యత గురించి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల్పఇన్సిపల్ ఫిలిప్‌కుమార్, డీన్ తిప్పారెడ్డి, ప్రైమరీ ఇన్‌చార్జ్ లీలావతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ హేమలత, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

## భూమిని తనిఖీ చేసిన ఆర్డీవో



భూమి తనిఖీ చేస్తున్న ఆర్డీవో వసపంతబాబు

డి.హిరేహాళ్, మార్చి 12 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం డివిజనల్ అధికారి వసంతబాబు, తహసీల్దార్ మునివేలుతో కలిసి భూమిని తనిఖీ చేశారు. బుధవారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని పూలకుర్తి పొలంకు సంబంధించిన సర్వే నెంబర్ 34ను ఎన్ఏ కోసం భూ యజమాని మమ్మద్ వికాస్ దరఖాస్తు చేశారు. యజమాని దరఖాస్తు మేరకు భూమికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్నఅంశాలతో పాటు ఎన్.ఏ. చేసేందుకు అన్ని అర్హతలను పరిశీలించినట్లు ఈ సందర్భంగా తహసీల్దార్ తెలిపారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అమరాపురం మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం నందు బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వైయస్సార్ సర్కిల్ నందు వైయస్సార్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఎంపీపీ ఈరన్న వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి ఎంపీటీసీలు నాగభూషణ,నారాయణగౌడ్, హనుమంతరాయ, జె.సి.ఎస్ కన్వీనర్ ఉప్పార్లపల్లి శివన్న, సీనియర్ నాయకులు మాజీ వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతరాయప్ప, రాజశేఖర్, లోకేష్, మైనార్టీ నాయకుడు అన్వర్, సర్పంచ్ గోవిందప్ప సదానంద గౌడ్ వెంకటరమణ ప్ప లోకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వైయస్సార్ అమర్ రహే అని నినాదాలు చేస్తూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి పది నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటికీ సూపర్ సిక్స్ పథకాలు అమలులో జాప్యం జరుగుతున్నట్లు, కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చకపోతే ప్రజల తరపున ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు చేపట్టిన ఫీజు పోరు బాట కార్యక్రమానికి ప్రత్యేక వాహనాల ద్వారా వెళుతున్నట్లు తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి





కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ, స్వచ్ఛ భారత్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 17వ తేదీన తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని చిలమత్తూరు మండల కేంద్రంలో బుధవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఏళ్ల తరబడి గ్రామపంచాయతీలో ప్రజలకు అనేక సేవలు అందిస్తూ పర్యావరణాన్ని కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచకుండా బానిసలుగా తయారుచేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల తలరాతలు మారలేదని కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న జిఓలను ప్రభుత్వం అట్టకెక్కిచ్చాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం నేరుగా కార్మికుల ఖాతాల్లోకి జీతాలు చెల్లిస్తున్నారని ఆ విధంగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కార్మికులకు వేతనాలు చెల్లించి కనీస సౌకర్యాలు యూనిఫామ్, గుర్తింపుకార్డులు, నూనె, సబ్బులు, చెప్పులు, గ్లౌజులు ఇవ్వడం లేదని, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ కష్టాలు తీరుతాయని ఇతర కార్మికులతో పాటు గ్రామపంచాయతీ కార్మికులు కూడా ఆశించారన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ రామచంద్ర, రైతు సంఘం నాయకులు లక్ష్మినారాయణ, గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు గౌస్, చలపతి, రఫిక్, నరసింహప్ప, వేమారెడ్డి, నాగప్ప, ఆదిలక్ష్మి, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవనం ప్రారంభం



ఉద్యానవనాన్ని ప్రారంభిస్తున్న హెచ్ఎం

చిలమత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త

చిలమత్తూరులో పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉద్యానవనాన్ని పాఠశాల హెచ్ఎం బుధవారం ప్రారంభించారు. పాఠశాల ప్రారంభించి 69 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో "అమరజీవి పొట్టి శ్రీరాములు ఉద్యానవనం"తో పాటు ఉద్యానవనంలో పాఠశాల పేరును, చిలమత్తూరు పేరును 3డి ఆకృతిలో నిర్మించి రంగులమయంగా తీర్చిదిద్దారు.

## చేతి పంపు మరమ్మత్తు



చేతిపంపు రిపేరు చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మార్చి 12 ప్రభాతవార్త

మండలంలోని పడమటి కోడి పల్లి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు చేతిపంపు మరమ్మత్తు కార్యక్రమాన్ని శివ నిర్వహించారు వేసవికాలంలో తాగునీటి ఎద్దడిని నివారించడం లో భాగంగా పడమటి కోడిపల్లిలో చేతి పంపు మరమత్తులు చేపట్టారు

## ప్రకృతి వ్యవసాయంతో మంచి దిగుబడులు వస్తాయి

**పొలాలను పరిశీలించిన అధికారులు**



బత్తలపల్లిలో కాశప్ప పొలాన్ని పరిశీలిస్తున్న సెర్ప్ అధికారులు

బత్తలపల్లి, మార్చి 12 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు సాగు చేయడం ద్వారా మంచి దిగుబడులు వస్తాయని సెర్ప్ అధికారులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేస్తున్న కాశప్ప పొలాలను,రాఘవంపల్లి గ్రామంలో శివప్రసాద్ సాగు చేస్తున్న చీని పంటలను సెర్ప్ అధికారులు పరిశీలించారు.చీప్ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఆఫీసర్,డీపీఎం ఆదేశాల మేరకు బత్తలపల్లి మండలంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పొలాలను ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణ,ఏపీఎం సుదర్శన్ రాజు,ఎఫ్పిఓ సిబ్బంది,మండల సమాఖ్య అధ్యక్షురాలు,కార్యదర్శి, కోశాధికారి తదితరులు బత్తలపల్లిలో సాగు చేస్తున్న



రాఘవంపల్లిలో జీవామృతంతో విత్తనశుద్ధిని పరిశీలిస్తున్న సెర్ప్ అధికారులు

కాశప్ప పొలంలో ఏటిఎం మోడల్,ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు.ఏటీఎం మోడల్ పద్ధతిలో ఆదాయం పొందుతున్న పార్వతి, గంగమ్మ,నారాయణమ్మలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వివో లీడర్,విఓఏలు ఏటిఎం మోడల్ వేసుకుని లబ్ది పొందుతూ మిగిలిన సభ్యులతో చేయించేలా సెర్ప్ సిబ్బంది పర్యవేక్షించాలన్నారు.రాఘవంపల్లి గ్రామంలో శివప్రసాద్ సాగు చేస్తున్న చీని పంట పీఎండీఎస్లో ఆరు రకాల ప్రధాన పంటలైన ఆముదం, కంది,సజ్జ, అనుములు, అలసంద, గోరుచిక్కుడు,23 రకాల జీవ వైవిధ్య పంటల విత్తనాలు బీజామృతంతో విత్తన శుద్ధి చేసి,ఘనా జీవామృతం పొడర్తో కలిపి విత్తడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బందితోపాటు ఛాంపియన్ ఫార్మర్స్, ఎన్ఎఫ్ఏ, మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల సమాఖ్య లీడర్స్,సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## జనసేన పిఠాపురం బహిరంగ సభకు తరలిరండి...!

**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం పిలుపు**



పోస్టర్లను విడుదల చేస్తున్న జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం,

ధర్మవరం,మార్చి12(ప్రభాతవార్త)

జనసేన పార్టీ స్థాపించి 12వ ఆవిర్భావ దినోత్సవ సభను కాకినాడ జిల్లాపిఠాపురంలో ఈనెల 14న నిర్వహించే మహాసభకు ఉమ్మడి జిల్లా నుంచి బారీ ఎత్తున తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ మేరకు జనసేనపార్టీ కార్యాలయంలో బుధవారంపిఠాపురం మహాసభకు సంబంధించిన పోస్టరలను ఆయనతోపాటు జనసేన నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా చిలకం మధుసూధన్రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీని సినీనటుడు పవనకల్యాణ్ పార్టీని స్థాపించి 12సం వత్సరాలు అవుతున్న సందర్భంగా పిఠాపురంలో ఈ మహానభను నిర్వహించడం జరుగుతుందన్నారు. పవన్ కల్యాన్ గత ఐదేళ్ల వైసీపీ హయాంలో ఎన్నోఅవమానాలు, కష్టాలు పడ్డారని, వాటిని ఎదుర్కొని పార్టీ నాయకులకు, కార్యకర లకు అండగా నిలిచారన్నారు. ఆయన కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి, అక్రమాలు, కబ్జాలపై పోరాడారన్నారు. పిఠాపురం మహాసభకుతరలివచ్చే నాయకులు, కార్యకర్తలకోసం బస్సులను ఏర్పాటుచేశామని, అదేవిధంగా కాకినాడలో ప్రత్యేకంగా కాపు కల్యాణమండపాన్ని కూడా ఏర్పాటుచేశామన్నారు. వీరికి భోజనం, వసతి సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో హిం దూపురం నియోజకవర్గ ఇన్చార్జికులరమేష్, రాప్తాడు నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే పవన్ కుమార్, పెనుకొండ నాయకులు కుమార్, మత్స్యకార వికాస విభాగవ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెస్తశ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు అడ్డగిరి శ్యాంకుమార్ నాయకులు మోహన్నాయుడు పాల్గొన్నారు.

## 70 మామిడి చెట్లుదగ్ధం

బ్రహ్మ సముద్రం.మార్చ్ 13. ప్రభాతవార్త



కాలిన మామిడి తోటను పరిశీలిస్తున్న అధికారులు

మండల పరిధిలోని వేపులపర్తి గ్రామం నందు. ఉచ్చు ప్పరామదాసు బార్య గారి వెంకటమ్మకు చెందిన కాపుకువచ్చిన 70.మామిడి చెట్లు దగ్ధయ్యాయి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో కాపుకాస్తున్న(8 సంవత్సరాలు చెట్లు) కాలి దగ్ధం అయ్యాయి. కాపు కస్తున్న చెట్లు కాలి పోవడం తో.బాధితురాలు వెంకటమ్మ లబో దిబో మని ఏడ్చింది .సుమారు.ఒక లక్ష యాభై వేల రూపాయలు ఆస్తి.నష్టం జరిగినట్లు అధికారులు వేపులపర్తి వి ఆర్ ఓ మల్లికార్జున .ఉద్యాన వన అధికారి ముజఫర్ కలిపోయిన చెట్లను పరిశీలించి అధికారులకు సమాచారం తెలియ చేశారు.

06ATP27_06ATP27.qxd 12-03-2025 PM 10:50 Page 1



## మద్యం మత్తులో కారుతో గుద్దేశాడు

### నిందితుడి పై చర్యలు తీసుకోవాలని సీఐకు ఫిర్యాదు

పుట్టపర్తి, మార్చి 12, ప్రభాతవార్త

మద్యం మత్తులో కారు నడుపుకుంటూ రాత్రి సమయంలో వాకింగ్ చేస్తున్న తన భర్తను గుద్ది వెళ్ళిపోయిన నిందితుడుపై చర్యలు తీసుకొని తమ న్యాయం చేయాలని రమావత్ వరలక్ష్మీ బాయి అనే మహిళ పుట్టపర్తి అర్బన్ సీఐ సునీతకు ఫిర్యాదు చేశారు. బుధవారం పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శంకర్ నాయక్ పుట్టపర్తి టౌన్ గోకులం లోని శ్రీ సాయి నివాస్ అపార్ట్మెంట్ నందు నివాసం ఉంటున్నారు. శంకర్ నాయక్ బీడుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల నందు హిందీ పండిట్ గా ఉద్యోగం చేస్తూ జీవనం సావిస్తున్నారు. అయితే ఈనెల 6032025 రాత్రి భోజనం తిన్న తర్వాత తన భర్త వాకింగ్ కోసం వెళ్లారని, రాత్రి సుమారు 930.గంటలకు తాను ఇంట్లో ఉండగా చిత్రావతి బైపాస్ రోడ్డు నందు గంగమ్మ గుడి వద్ద ఎస్పి క్యాంప్ ఆఫీస్ దగ్గర్లో తన భర్త ను ఒక కారు డ్రైవర్ అతిగా మద్యం సేవించి తన కారును అతివేగంగా ఢీ కొట్టి వెళ్ళిపోయాడని, ఆ విషయాన్ని తన భర్త నాకు ఫోన్ చేసి చెప్పగా వెంటనే నేను, నా ఇరువురు కుమారులు, తమ బంధువులు సంఘటన స్థలానికి వెళ్లి తన భర్తను చూడగా ఎడమ చేయి మరియు ఎడమముక్కి, మెడ వద్ద రక్తదాయలై పడి ఉన్నాడ వెంటనే మేము నాభర్తను చూపించుకోవడానికని ప్రైవేట్అంబులెన్స్లో బెంగళూరుకు వెళ్లి ఎస్టేర్‌హాస్పిటల్‌నందు చూపించుకోవడం జరిగిందన్నారు. బుధవారం పుట్టపర్తికి వచ్చి తనభర్తకు జరిగిన యాక్సిడెంట్‌గురించి ఫిర్యాదు చేసుకుంటున్నట్లు తెలియజేశారు. తన భర్తను గుద్దినకారు గురించి విచారించుకోగా వైజాగ్ కు చెందిన ప్రస్తుతం పుట్టపర్తి గోకులం నందు నివాసం ఉన్న సుబ్రహ్మణ్యం కుమారుడు అని తెలిసిందని, సదరు కారు నంబరు రీతి43వి3148 గా తెలిసిందని, సదరు డ్రైవర్ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఉపాధ్యాయుడిని పరామర్శించిన వైఎస్ఆర్టిఏ నాయకులు ఈనెల 06వ తేదీ చిత్రావతి రోడ్డు దుర్గమ్మ గుడి దగ్గర కారు ప్రమాదానికి గురైన బీడుపల్లి ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు శంకర నాయక్ ను వైయస్సార్ టి ఎ జిల్లా అధ్యక్షులు పి .వి. రమణారెడ్డి నాయకులు శ్రీనివాసరెడ్డి,ప్రభాకర్ రెడ్డి, వాసు తదితరులు పరామర్శించారు. సర్జరీలు జరిగి ఇంటికి వచ్చిన ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి మళ్లీ విధుల్లో పునరంకితం కావాలని వారు ఆకాంక్షించారు.

## గౌడనకుంటలో వైభవంగా కొల్లాపురదమ్మ దేవికి విశేష పూజలు



కొల్లపురదమ్మ దేవికి విశేష పూజలు దృశ్యం

అమరాపురం మార్చి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని గౌడనకుంట గ్రామం నందు కొల్లపురదమ్మ దేవికి విశేష పూజ కార్యక్రమాలను గౌడనకుంట కెంగనరసప్ప కుటుంబ సభ్యులు సత్యసాయి జిల్లా వెలుగు పీడీ నరసయ్య లచే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి తెల్లవారుజామునే అభిషేకం అర్చనలతో పాటు విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సన్న లింగప్ప, మాజీ సర్పంచ్ కరియమ్మ, మంజునాథ్ గౌడ్ ,వీరక్యాతరాయప్ప,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అంబేద్కర్ కుటుంబ సభ్యులు దేవరాజు, మహంతేష్ ముద్దరాజు, మల్లేష్ నవీన్ , ఈరన్న, శ్రీ కాంత్ మరియు విచ్చేసిన ప్రముఖులకు గౌడనకుంట డీలర్ నాగరాజ్ ,నవీన్, అశోక్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎన్టీఆర్ సుజలస్రవంతి ప్లాంటు ప్రారంభం

రామగిరి, మార్చి 12 ప్రభాతవార్త



వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ట్రస్ట్ సహకారంతో ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంటును బుధవారం ప్రారంభించారు. టిడిపి నాయకులు అందరు సమైక్యంగా కలిసి ఈ ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థ సహకారంతో ఈ ప్లాంటు ప్రారంభించినట్లు టిడిపి నాయకులు తెలిపారు. గ్రామంలో గతంలో ఉన్న చెడిపోయి మరమత్తులకు కూడా నోచుకోకపోవడంతో ఈ విషయాన్ని పరిటాల సిద్దార్థ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన గ్రామానికి కొత్తగా వాటర్ ప్లాంటు మిషస్తు పంపిణీ సహకరించారన్నారు. గ్రామంలో వాటర్‌ప్లాంటు ఏర్పాటుకావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఫీజు బకాయిల నేరం జగన్ రెడ్డిదే..!

మడకశిర టౌన్ మార్చి 13 ప్రభాతవార్త

జగన్ రెడ్డి నిరంకుశ పాలన వల్లే రూ 4720 కోట్ల ఫీజు బకాయిలని ఎస్సీ, ఎస్టి, బీసీ విద్యార్థులపై కక్షతోనే జగన్ రెడ్డి వైసిపి పాలనలో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేశారని బీసీ సాధికారిక కుంచిటి ఒక్కరిగా రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ: రూ, 4,720 కోట్ల బకాయిలు పెట్టిన వైసిపి నాయకులకు ఫీజు రీయింబర్స్మెంట్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. జీవో నెం.77 తీసుకొచ్చింది జగన్ రెడ్డి కాదా, ఇప్పుడు అదే జీవో ను రద్దు చేయాలనడం దారుణం కాదా అని అన్నారు.వైసిపి నాయకులకు నిజంగా విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే యువత పోరు బాట సైకో జగన్ ప్యాలెస్ ముందు చేయండి. విద్యార్థుల భవిష్యత్తు పట్ల కూటమి ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యాశాఖ మం త్ర నారా లోకేష్ త్వరలోనే విడతల వారిగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను మంజూరు చేస్తారని.. అలాగే లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళన చేస్తున్నారని, దేశ విద్యా వ్యవస్థ లోనే ఒక దిక్సూచిగా నిలుస్తారు అని అన్నారు.

## ఘనంగా సరస్వతి పూజా కార్యక్రమం

బెలుగుప్ప, మార్చి 12 ప్రభాతవార్త



సరస్వతి పూజలు నిర్వహించిన దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకట ప్రసాద్‌లు పాలరాతి సరస్వతి విగ్రహానికి విద్యార్థుల చేత పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి పెద్దన్న, ఎస్ఐ శివ, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 10వ తరగతి విద్యార్థులకు 570 మార్కులు వస్తే 5వేలు అందజేస్తామని విద్యార్థులకు తెలియజేశారు. అందులో భాగంగా మండల విద్యాధికారి 570 మార్కులు వచ్చిన వారికి బెంగుళూరు నుంచి హైదరాబాద్‌కు విమాన ప్రయాణం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ విద్యార్థులు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని వారికి తెలియజేశారు. ఎంఇఓ సొంత నిధులతో 30వేలు విలువ చేసే జ్ఞాపికలను, విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

## విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాల వల్ల ఏకాగ్రత పెంపొందును.

### పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న డిఎస్పి, ఏజీఎం, పాఠశాల సిబ్బంది

కొత్తచెరువు మార్చి 12 ప్రభాతవార్త.

నేటి ఆధునిక టెక్నాలజీ లో విద్యార్థులు వివిధ పోటీల్లో రాణించాలంటే క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవడం వల్ల విద్యార్థుల్లో శారీరిక పెరుగుదలతో పాటు మానసిక పరిపక్వత చెందటం వలన ఏకాగ్రత కలిగి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు కొత్తచెరువు చైతన్య పాఠశాల నందు బుధవారం శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.ఎస్.రావు జ్ఞాపకార్థం జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ఏ జి ఎం సుబ్బారెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ విచ్చేశారు ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి విద్యతోపాటు క్రీడల్లో కూడా మంచి ప్రావీణ్యం కలిగి ఉండాలి అన్నారు క్రమం తప్పకుండా యోగ, క్రీడల ఆడడం వల్ల విద్యార్థులకు మానసిక పరిపక్వత వల్ల ఏకాగ్రత పెంపొందును ఏజి ఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.ఎస్.రావు జ్ఞాపకార్థం మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగింది ఆయన శ్రీ చైతన్య విద్యాసంస్థలు స్థాపన తో ఎంతోమంది విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లు మరెన్నో ఉన్నత పదవులు పొందడం జరిగింది విద్యార్థులకు రన్నింగ్ రేస్, షటిల్ వాలీబాల్, షాట్ పుట్, తదితర క్రీడా పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు ఈ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ఏజీఎం సుబ్బారెడ్డి ప్రిన్సిపాల్స్,విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ బాలకృష్ణ, మోహన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రోహిణి కోఆర్డినేటర్లు ఇర్షాద్ అనిత, సబిత, ఏవోలు నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, జోనల్ పిఈటి, విజయ్ కుమార్, పీఈటీలు, నరేంద్ర కవిత మాధవి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైన కాటికోటేశ్వర బ్రహ్మోత్సవాలు

బత్తలపల్లి, మార్చి12 ప్రభాతవార్త



బ్రహ్మోత్సవాలలో తొలి పూజలు అందుకుంటున్న కాటికోటేశ్వరుడు



తొలి పూజలు నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్తలు

మండలంలోని కాటికోటేశ్వరుని బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని సంజీవపురం వద్ద గల కాటికోటేశ్వర క్షేత్రంలో ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.సుప్రభాత సేవలతో స్వామి వారిని మేల్కొలిపి నిత్యకట్ల కైంకర్య సేవలను వేదపండితులు ధనుంజయశర్మ నిర్వహించారు.కాటికోటేశ్వరున్ని సుగంధ ద్రవ్యాలతో శుద్ధి చేశారు.ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.క్షేత్రంలో దుకాణాల కోసం స్థలాలు కేటాయించడంతో వ్యాపారులు తాత్కాలిక అంగళ్లను ఏర్పాటు చేసుకుంటున్నారు.ఎండ వేడిమి నుంచి ఉపసమనానికి శామియానాలు వేస్తున్నారు. స్వామిప్రభను ఆశీనులు చేయుటకు ఏర్పాట్లు చేస్తుండడంతో బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది.అనంతరం స్వామి మూలవిరాట్ కు పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలోని కాటమయ్య స్వామిని పెళ్లి కొడుకును చేసి ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్టూరు నరసింహారెడ్డి,నిరంజన్ రెడ్డి, లింగారెడ్డి, రవీంద్రారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, పాటిల్ ఓబిరెడ్డి, నరసింహారెడ్డి,గోవర్ధన్ రెడ్డి, పీసీ.రెడ్డి, తదితరులతోపాటు ఆలయఅర్చకులు పలువురుభక్తులు పాల్గొన్నారు.కాటి కోటేశ్వరుని బ్రహ్మోత్సవాలలో నేడు మండలంలోని సంజీవపురం గ్రామ సమీపంలో వెలసిన కాటికోటేశ్వరుని బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు (గురువారం) స్వామివారి మూలస్థానమైన ఈదుల ముషూరు గ్రామం నుంచి పల్లకిలో స్వామివారి మూలవిరాట్ను కాటికోటేశ్వర క్షేత్రంలోకి తీసుకొస్తారు.అక్కడ ఆలయధర్మకర్తలు తొలిపూజలు చేయడంతో ఉత్సవాలు వైభవంగా ప్రారంభమవుతాయి.ఆ రోజు పరిసర గ్రామాల వారు పానకం బండ్లతో కాటమయ్య కొండ చుట్టూ ప్రదక్షిణలుచేస్తారు ఆరాత్రిపూజలు,భజనలు విశేషంగా జరుగుతాయి.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధన లక్ష్యం.. ఎస్ఓ సువర్ణ..

చెన్నేకొత్తపల్లి, మార్చి, 12(ప్రభాతవార్త



ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నె కొత్త పల్లి కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినిలు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనే లక్ష్మని కస్తూర్బా పాఠశాల, ఎస్ ఓ,సువర్ణ అన్నారు, చెన్నె కొత్తపల్లి కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిలు, 39 మంది, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థునీలు, 33,మంది, రెండవ సంవత్సరం విద్యార్థినిలు 16,మంది ఉన్నారు, ఈ పాఠశాలలోని విద్యార్థినిలు ఉత్తమ, మార్కులు సాధించేలా, పంచతంత్ర, ప్రణాళిక అమలు చేస్తున్నారు, రెండు రోజులకు ఒకసారి, ప్రతివారం పరీక్షలు నిర్వహిస్తున్నారు, అలాగే ఈనెల 17వ తారీకు నుంచి 10వ తరగతి పబ్లిక్, పరీక్షలు దృష్టిలో ఉంచుకొని, కస్తూరిబా పాఠశాలలో ఉన్న విద్యార్థినిలు, ఉత్తమమైన ఫలితాలు సాధించేందుకు, కస్తూర్బా ప్రిన్సిపల్ సువర్ణ అలాగే టీచర్స్, ప్రత్యేక చొరవ తీసుకొని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం చెన్నై కొత్తపల్లి మండలంలోని కస్తూర్బా పాఠశాలలో, చదువుతున్న విద్యార్థినీలు, మండలంలోని మొదటి ర్యాంకులు సాధిస్తున్నారని ఈసారి కూడా, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 100 ఫలితాలు సాధించడానికి కృషి చేస్తున్నామన్నారు.

## మంత్రి ఇలాఖాలో అక్రమాలను నిగ్గుతేల్చండి...!

### 6502 సర్వేనెంబర్లలో అక్రమాలపై విచారణ చేపట్టాలంటూ సీపీఐ ధర్నా



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ధర్మవరం,మార్చి12(ప్రభాతవార్త):

పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలో 8502 సర్వేనెంబరులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని సీపీఐ నియోజకవర్గ ఇన్చార్జ్ మునుగుమధురెవిన్యూ అధికారులను డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గకార్యదర్శి మునుగుమధు ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు, ప్లంబర్స్ బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మునుగుమధు మాట్లాడుతూ..... మంత్రి ఇలాకాలో 6502 సర్వేనెంబరులో రూ.50కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకుని ప్లంబర్స్ యూనియన్ నాయకులు కుమ్మక్కై ఆ భూమిని అర్హులైన ప్లంబర్లకు అందకుండా అప్పటి అధికార పార్టీని అడ్డుపెట్టుకుని భూమి యజమానులను బెదిరించి మరో వైపు అసలైన ప్లంబరిని కూడా తొక్కిపెట్టేసి యూనియన్ పేరు చెప్పుకుని మ ఎగ్గురు వ్యక్తులు దాదాపు 30 నుంచి 35 పట్టాలు తమ బినామీ పేర్లతో దోచేశారు. అప్పటి అధికార పార్టీ వైసీపీ సహకరించినందుకు నజరానాగా అప్పటి ఎమ్మెల్యేకేతిరెడ్డి అనుచరులకు కూడా 10 పట్టాలు అప్పనంగా ఇచ్చేశారు. పేదల భూములు కాజేసిన వారిపై చట్టపరంగా అసలైన అర్హులకు విలువైనపట్టాలు అం దేలా చర్యలు తీసుకుని సదరు వ్యక్తులపై 420 కేసులు నమోదు చేయాలన్నారు.. అంతకు మునుపు ధర్నా జరుగుతున్న సమయంలో కార్యాలయంలో పనిచేసే అధికారులను కూడా కార్యాలయంలోకి వెళ్లకుండా సీపీఐ నాయకులు అడ్డుకున్నారు.విదులు నిర్వహించకుండా మమ్మలను అడ్డుకుంటే ఎలా కార్యాలయ ఏఓ కుప్రా సీపీఐ నాయకులతో వాదించడంతో ఆర్డీఓ వచ్చే వరకు ధర్నా విరమించమని తేల్చేచెప్పారు. దీంతో ఆర్డీఓ క్యాంపులో ఉండటం వల్ల ఆయన ఫోన్ ద్వారా తహశీల్దార్ నటరాజ్ కు ధర్నా జరుగుతున్న విషయాన్ని చెప్పారు. దీంతో తహసీల్దార్ నటరాజ్ ధర్నా వద్దకు వచ్చి ఎందుకు దర్నా చేస్తున్నారని సీపీఐ నాయకులను అడగడంతో వారు 6502లో అక్రమాలను వివరించారు. స్పందించిన తహసీల్దార్ 650 2లో జరుగుతున్న నిర్మాణ పనులను ఆపేసి అందులో విచారణ జరిపి బోగస్ అని తేలితే కేసులు నమోదు చేయిస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు.ఈ ధర్నాలో సీపీఐనాయకులు రవికుమార్, రమణ, చేనేత నాయకులు పోలా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రూట అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

గోరంట్ల,మార్చి 12 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు పద్మావతి అధ్యక్షతన రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట ఏపి)రాష్ట్ర అదరపు ప్రధాన కార్యదర్శి ఫైరోజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయునుల ప్రతిభా సేవలు పిల్లలతో ఆత్మీయత, అభిమానం, ప్రేమ గురించి కొనియాడారు, అలాగే మరికొందరు మహిళలు సమాజ నిర్మాణం లో మహిళా పాత్ర స్త్రీలు ఉన్నత శిఖరాన్ని ఎదగడాన్ని విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు, అనంతరం ప్రధానో పాధ్యాయురాలు ప్రభావతి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అయిషా ,పాఠశాల ఉపాధ్యాయులు ఫర్ జాన పర్వీన్,ప్రతిభ భారతి, రూబీనా, సుగుణమ్మ ఎంపీపీ ఎస్ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు గుల్నాజ్ లను ఘనంగా సత్కరించారు, ఈ కార్య క్రమంలో ఉర్దూ హై స్కూల్ ఉపాధ్యాయులు, రూట జిల్లా సంయుక్త అధ్యక్షులు మసివుల్లా,నబిరసూల్,ఆరిఫ్అలి,అల్లాబకష్,షాహిద్,పిడి.రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల లైంగిక వేధింపుల నివారణపై అవగాహన కార్యక్రమం



బాలల సంరక్షణ పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా వైద్యము మార్చ్ 12 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం (ఆర్ బి ఎస్ కే) జిల్లా అధికారి డా. సి .నివేదిత పర్యవేక్షణలో బాలల లైంగిక వేధింపుల నివారణపై ప్రత్యేక శిక్షణా తరగతులు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. ఫై రోజా బేగం మాట్లాడుతూ, చిన్నపిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు, సంరక్షకులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చిన్నారులు లైంగిక వేధింపులకు గురి కావడం పెరుగుతున్న నేపథ్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ అత్యవసర సహాయ టోల్ ఫ్రీ నంబర్లు 1098, 181, 100 వంటి సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.డిఈఐసి చైల్డ్ అండ్ క్లినికల్ సైకాలజిస్ట్ సిరిగిరి సుందర్ రావు శిక్షణా తరగతులు నిర్వహించి, బాలల మానసిక ఆరోగ్యంపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్.బి.ఎస్.కె సమన్వయకర్త డా. సి. నివేదిత మాట్లాడుతూ, చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దుర్వినియోగ ఘటనలు, మానసిక ఆరోగ్య సమస్యలు, దుర్వ్యసన ప్రభావాల గురించి వివరించారు.ఫోక్సో చట్టం ప్రాముఖ్యతను స్పష్టం చేస్తూ, లైంగిక వేధింపులను అరికట్టేందుకు అందరికీ చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం అందించి, చట్ట పరంగా బాధ్యులపై చర్యలు తీసుకోవడం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, జువెనైల్ శాఖ, వికలాంగుల శాఖ, సెకండరీ, ఒకేషనల్ విద్యా శాఖ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో బుధవారం వైకాపా 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, గంగరాజుయాదవ్, నాయకులు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, మల్లయ్యయాదవ్, రంగస్వామి, సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్లు రమణ, వరదరాజులు, రమణ, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాలలో, మెట్ట భూములలో రైతులు మునగ పంట వేయాలి



వరి పంటల పొలాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

బుక్కపట్నం, మార్చి 12 ప్రభాతవార్త

నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాలలో, మెట్ట భూములలో రైతులు మునగ పంట వేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ రైతులకు పిలుపునిచ్చారు బుధవారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బుక్కపట్నం మండలం, కొత్తచెరువు మండలంలో ఈ క్రాప్ నమోదు రభి సీజన్లో సూపర్ చెక్ కార్యక్రమం అమలపై రైతులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఏ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. బుక్కపట్నం మండలం సిద్ధ రామాపురం పూజారికేసప్ప, అనే రైతు గొట్టప్ప బావి ద్వారా వేరుశనగ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, అనంతరం మహిళ కౌలు రైతు షేక్ బి బి జాన్ వేరుశనగ పంటలను పరిశీలించిన, వెంకటేష్, కొత్తచెరువు మండలం కే లోచేర్ల పి సరోజిని, వరి పంటల పొలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ఆయా ప్రాంతాల రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి పంటకు పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల వల్ల భూగర్భ జిల్లాలో పొదుపు చేయడమే కాక ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చును రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు, తక్కువ విద్యుత్తు, తక్కువ నీటితో వరికి బదులుగా అపరాలు, మొక్కజొన్న, చిరుధాన్యాలు, కూరగాయల సాగుతూ మంచి దిగుబడులు పొందవచ్చు, ఏ పంట కైనా భూమి సారాను బట్టి ఎరువులు వాడాలి విచన్న రహితంగా ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలు రైతులకు తెలపాలని అధికారులు నాదేశించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి, ఏ పంట వేయాలి, ఏ రకం వేయాలి, ఏ పంట వేయకూడదు అనేది రైతులకు చెప్పాలి. వరితో పాటు అదే స్థాయిలో ఆదాయం వచ్చే మార్గాలను రైతులకు చూపించాలి. నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాలలో, మెట్ట భూములలో రైతులు మునగ పంట వేయాలి రైతులకు తెలిపారు.

## జిల్లాలో 448 గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

- జిల్లాకు 48 కొత్త బస్సులకోసం ప్రతిపాదనలు
- 38 మందికి త్వరలో కారుణ్య నియామక పత్రాలు
- ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆదోని
- ఉరవకొండ డిపో, ప్రయాణీకుల ప్రాంగణం తనిఖీ



ఉరవకొండ ఆర్టీసీ డిపోలోని గ్యారేజీలో బస్సును పరిశీలిస్తున్న ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆదోని

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో 503 గ్రామలు ఉంటే అందులో 448 గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆదోని అన్నారు. బుధవారం ఆయన ఉరవకొండ ఆర్టీసీ డిపోతోపాటు ప్రయాణీకుల ప్రాంగణాన్ని తనిఖీ చేశారు. డిపోలోని గ్యారేజీలో బస్సుల మరమ్మతులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రయాణీకుల ప్రాంగణంలో ప్రయాణీకులకు ఏఏ సౌకర్యాలు కల్పిస్తున్నారని పరిశీలించి ప్రయాణీకులతో మాట్లాడి ఆరా తీశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేఖరులతో ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని మాట్లాడుతూ జిల్లాలో 7 డిపోల పరిధిలో 519 బస్సు సర్వీసులు నడుస్తున్నాయని ఇందులో పల్లె వెలుగు బస్సులు 274, ఎక్స్‌ప్రెస్‌లు 121, అల్ట్రా ఎక్స్‌ప్రెస్ 75, అల్ట్రా డీలక్స్ 27, అల్ట్రా పల్లెవెలుగు 17, ఏసీ స్లీపర్ 2, ఇంద్ర 2 బస్సులు నడుస్తున్నాయన్నారు. ఇదివరకే జిల్లాకు 98 కొత్త బస్సులు రాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి మరో 48 కొత్త బస్సుల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. గడిచిన 2 సంవత్సరాల్లో 130 మందిని ఆర్టీసీ, వివిధ శాఖల్లో కారుణ్య నియామకాలు జరుపడం జరిగిందన్నారు. మరో 38 మందికి కండక్టర్లుగా త్వరలోనే నియామక పత్రాలు అందిస్తామన్నారు. జిల్లాలో రద్దీగా ఉన్న రూట్లలో బస్సులను పెంచడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిపో మేనేజర్ హంపన్న డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతి, ఆంజినేయస్వామి గోపుర ప్రతిష్టాపన

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి

అగళి, మార్చి 12 ప్రభాతవార్త



కళశ స్థాపనలో పాల్గొన్న జడ్పిటిసి

మండల పరిధి లోని బొమ్మాసన పల్లి గ్రామంలో గణపతి దేవాలయంతోపాటు ఆంజినేయస్వామి దేవాలయానికి నూతనంగా గోపురాలను నిర్మించడంతోపాటు, జీర్ణోద్దారణ కార్యక్రమాన్ని గ్రామస్తులు చేపట్టారు. గోపుర ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. గత మూడు రోజులుగా హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, మృత్యుంజయ హోమం, కుంకుమార్చన, పూజలను వేద పండితులతో చేయించారు. మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో, దేవతల విగ్రహాలను ఊరేగించారు. గణపతి, ఆంజినేయస్వామి దేవాలయాలను నిర్మించి ప్రారంభించారు. ఈ గోపుర ప్రతిష్టాపన కార్యక్రమానికి జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ దాసిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు సునీల్ రంగారెడ్డి తదితరులు హాజరయ్యారు. గ్రామం మొత్తం గత మూడు రోజులుగా జాతరను తలపించింది. మామిడి, అరటి తోరణాలతో, విద్యుత్ దీపాలతో బాగా అలంకరించారు. అభిషేకాల అనంతరం, మహా మంగళ హారతి కార్యక్రమంలో ఎక్కువ మంది భక్తులు పాల్గొన్నారు. మహామంగళ హారతి అనంతరం ఆలయ మండలి వారు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## నేడు నుంచి లక్ష్మినరసింహస్వామి, వీర ఓబులమ్మ దేవి దిబ్బాలు

రామగిరి, మార్చి 12 ప్రభాతవార్త

మండలంలోని గరిమేకలపల్లి గ్రామంలో గురు శుక్రవారాల్లో లక్ష్మినరసింహస్వామి, వీర ఓబన్న దిబ్బాల మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆలయ కమిటీ పెద్దలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం పూ బండు, తాళకావళ్లు, ఏడు అక్కమ్మగార్ల దేవాలయానికి చేర్చే కార్యక్రమాలు ఉంటాయన్నారు. శుక్రవారం దిబ్బాల మహాపూజ కార్యక్రమం జరుగుతుందని అనంతరం ఉట్ల పరుష కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోకి భక్తులు, ఆలయ కాపులందరు విచ్చేయాలని వారు కోరారు.

05ATP12_05ATP12.qxd 12-03-2025 PM 10:53 Page 1



## సచివాలయం ఉద్యోగులు లక్ష్యాలను పూర్తి చేయాలి

- డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున



సచివాలయం ఉద్యోగులకు సూచనలు ఇస్తున్న డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున

**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**

సచివాలయం ఉద్యోగులు లక్ష్యాలను పూర్తి చేయాలని డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. యాడికి మండల కేంద్రంలోని ఎంపిడిఒ సమావేశ భవనంలో బుధవారం నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున సచివాలయం ఉద్యోగులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి ఇచ్చిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం, ఇచ్చిన లక్ష్యం నెరవేర్చిన ఫలితాలు, ప్రభుత్వం ఆదేశించిన వివిధ సర్వేలు, వాటి ఫలితాల నమోదు, తదితర వాటిని త్వరగా పూర్తి చేయాలని, వారికి ఇచ్చిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని డిప్యూటి కలెక్టర్ వారికి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వీర్రాజు, ఇఒఆర్‌డి శశికళ, మండలంలోని సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి గరుడోత్సవం



**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి గరుడోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం ఆలయ అర్చకులు శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాభాతిక మంగళ వాయిద్య గీతా మంగళహారతులు గంగాహరణం ఆగమనిహెత కార్యక్రమం, గ్రామంలో బలిహరణాలు, భగవంతుని తిరుమజ్జ నాధులు ఆరాధన, సహస్ర నామ పూజ, ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి గ్రామంలో ఊరేగింపు, విశ్వరూప సందర్శన మంగళహారతి, మంత్రపుష్పాల సమర్పణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. రాత్రి స్వామివారు గరుడవాహనంపై పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ముస్తఫా కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందచేస్తున్న దృశ్యం

**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నృత్యం చేస్తూ మృతి చెందిన దూదేకుల ముస్తఫా కుటుంబానికి బుధవారం ఆలయ కమిటీ వారు 20 వేల రూపాయల ఆర్థికసాయం అందచేసినట్లు భక్తులు రూపునేని రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మృతదేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తేదేపా కన్వీనర్ రుద్రమనాయుడు, మధురాజు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీపై గ్రామసభ



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**పుట్లూరు, మార్చి 12 ప్రభాతవార్త**

మండలంలోని చింతకుంట గ్రామంలో 17వ విడత సామాజిక తనిఖీపై అధికారులు బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కందికాపుల గ్రామ పంచాయతీలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పనులను పరిశీలించారు. కూలీలను పనులు చేశారా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు శివరామయ్య, ఎస్ఆర్‌పి లక్ష్మీనారాయణ, డిఆర్‌పి ఆదినారాయణ, ఏపిడి చెన్నకేశవులు, ఏపిఒ నరేంద్ర, పెద్దపప్పూరు ఇఒఆర్‌డి సురేష్‌బాబు, పంచాయతీ సెక్రటరీ వసుంధర, ఇసి విజయ్, టెక్నికల్ అసిస్టెంట్ వెంగళరెడ్డి పాల్గొన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదుపై విచారణ



విచారణ చేపడుతున్న పోలీసులు

**పుట్లూరు, మార్చి 12 ప్రభాతవార్త**

మండలంలోని మడ్డిపల్లి గ్రామానికి చెందిన నారపరెడ్డి అనే వ్యక్తిపై నమోదైన ఎస్‌సి, ఎస్‌టి కేసుకు సంబంధించి పోలీసులు బుధవారం విచారణ చేపట్టారు. వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని నారాయణపల్లి గ్రామానికి చెందిన పర్వతాలు అనే వ్యక్తిని నారపరెడ్డి కులం పేరుతో దూషించడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం పర్వతాలు వద్ద నారపరెడ్డి 14 గొర్రెలను 1.90 లక్షలకు కొనుగోలు చేశాడన్నారు. అప్పట్లో 90 వేలు చెల్లించాడని, మిగిలిన డబ్బులు ఇవ్వాలని పర్వతాలు అడుతుంటే కులం పేరుతో దూషిస్తూ అసభ్యపదజాలంతో మాట్లాడాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు కావడంపై విచారణ చేపట్టినట్లు ఎస్ఐ వెంకటనరసింహ తెలిపారు.

## 14న శ్రీశివసాయిమందిరంలో శ్రీసత్యనారాయణస్వామివ్రతం

**తాడిపత్రిటౌన్, మార్చి 12 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయిమందిరములో హోలీ పౌర్ణమి సందర్భంగా ఈ నెల 14వతేదీ శుక్రవారం ఉదయం 9.30 గంటలకు శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ తెలిపారు. కావున భక్తులు శ్రీసత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీసత్యనారాయణస్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని కలిసిన గ్రానైట్ పరిశ్రమ యజమానులు



ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న గ్రానైట్ పరిశ్రమ యజమానులు

**తాడిపత్రిటౌన్, మార్చి 12 ప్రభాతవార్త**

తాడిపత్రి ప్రాంతంలోని గ్రానైట్ పరిశ్రమ యజమానులు విజయవాడలో తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తాడిపత్రి ప్రాంతంలో గ్రానైట్ పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందచేశారు. గత ప్రభుత్వంలో సర్ చార్జీల మోతతో గ్రానైట్ పరిశ్రమ అస్తవ్యస్తంగా మారిందని, ఈ సర్ చార్జీలను తొలగించడంతో పాటు రాయల్టీని తగ్గిస్తే గ్రానైట్ పరిశ్రమకు ఊపిరి పోసినట్లు అవుతుందని వారు తెలిపారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో కూడా జె.సి అశ్మిత్‌రెడ్డి గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలని విన్నయించగా అందుకు నారా లోకేష్ కూడా సుముఖత వ్యక్తం చేయడం జరిగిందని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఇదే అంశాన్ని శాసనసభాముఖంగా ప్రస్తావించడంతో తాడిపత్రి గ్రానైట్ పరిశ్రమ యజమానులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందచేయడం జరిగింది.

## గడ్డంవారిపల్లి గ్రామంలో పర్యటించిన ఆర్డీఓ



చెరువు వద్ద వున్న భూములను పరిశీలిస్తున్న ఆర్డీఓ కేశవనాయుడు

**యల్లనూరు, మార్చి 12 ప్రభాతవార్త**

మండలంలోని గడ్డంవారిపల్లి గ్రామంలో బుధవారం అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు పర్యటించారు. గతంలో భూములు ముంపుకు గురయ్యాయి. మిగిలిన భూములు సాగు చేసుకోవాలంటే చెరువుకు ఆనుకుని వున్న 86 ఎకరాల భూముల్లో నీటి శాతం ఎక్కువ కావడంతో అక్కడ పంటలు పండడం లేదని రైతులు అధికారులకు వినతిపత్రం అందచేశారు. దీంతో సమస్య తెలుసుకున్న ఆర్డీఓ కేశవనాయుడు గ్రామ సమీపంలోని చెరువు వద్దకు వెళ్ళి అక్కడ భూములను పరిశీలించారు. మీ సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజా, డిప్యూటి తహశీల్దార్ మునీంద్ర, ఆర్ఐ చిన్ననారాయణమ్మ, విఆర్ఒలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందచేస్తున్న దృశ్యం

**పెద్దవడుగూరు, మార్చి 12 ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న దాదాపు 300 మంది విద్యార్థిని విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల నిమిత్తం పరీక్షా సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు అట్టలు, పెన్నులు, తదితర సామాగ్రిని చిన్నవడుగూరు దివాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రాములు, పెద్దవడుగూరు మండల నాయకులు గంగరాజు. నాగేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపెద్దమ్మతల్లి ఆలయం ప్రారంభోత్సవం



హోమంలో పాల్గొన్న కాకర్ల రంగనాథ్

**తాడిపత్రిటౌన్, మార్చి 12 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలంలోని హుస్సేనాపురం గ్రామంలో కాకర్ల రంగనాథ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ అమ్మవారి నూతన దేవాలయం ప్రారంభోత్స వాన్ని బుధవారం ప్రారంభిం చారు. ఇందులో భాగంగా విగ్రహ పునఃప్రతిష్ట, హోమాన్ని ఏర్పాటు చేశారు. దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## బాలింతలకు కూరగాయల పంపిణీ




అంగన్వాడి నందు పండించిన కూరగాయలను గర్భవతులకు బాలింతలకు పంపిణీ చేస్తున్న సిడిపిఓ జయంతి.

**నల్లచెరువు మార్చి 12. ప్రభాతవార్త**

అంగన్వాడి ఆవరణంలో పండించిన. ఆకుకూరలు కూరగాయలు గర్భవతులకు శ్రేష్టం నల్లచెరువు తనకల్లు. గాండ్లపెంట. ప్రాజెక్టు పరిధిలోని సిడిపిఓ జయంతి. పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కలుషిత ఎరువులు లేకుండా బిందు సేద్యంతో పకృతి పరంగా . ఆకుకూరలు కూరగాయలు పండించాలని వ్యయంతో స్నక్ష అంగన్వాడీ కేంద్రాలలో పండించిన ఆకుకూర తటకూరలు, కూరగాయలను ఆ అంగన్వాడి. కేంద్రాల పరిధి లో ని గర్భవతులకు, బాలింతలకు, పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిడిపిఓ జయంతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల పరిధి లో గల ప్రీస్కూల్ పిల్లలకు ఆకుకూరలు, కూరగాయలను భోజనములో వాటిని ఉపయోగించి చిన్నారులకు వండి పెట్టాలని. రసాయనాయలు లేని ఆకుకూరలు కాయగూరలు తింటే గర్భవతులకు తల్లులకు ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనకల్లు సూపర్వైజర్ జయమ్మ కుక్కంటి సూపర్వైజర్ లక్ష్మీదేవి .గాండ్లపెంట సూపర్వైజర్ పద్మావతి. అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు

-ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రామకృష్ణ వినతి



ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం ఇస్తున్న సిపిఐ రామకృష్ణ

**ముదిగుబ్బ, మార్చి 12 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలంలో అడవిబాపణపల్లి తాండాకు చెందిన గిరిజనుల భూములు ఆక్రమించిన ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి వినతిపత్రం అందచేశారు. ముదిగుబ్బ మండల బిజెపి నాయకులు, ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణయాదవ్ గిరిజనులకు చెందిన 200 ఎకరాల భూములను దౌర్జన్యంగా ఆక్రమించి తనపేరిట తన కుటుంబ సభ్యుల పేరిట బంధువుల పేరిట రికార్డుల్లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమస్యపై ఈ నెల 4న అడవిబాపణపల్లి తాండా రైతులతో మమేకమై వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని గిరిజనలు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రస్తుత బిజెపి నాయకుడు అయిన ఆదినారాయణయాదవ్ గతంలో వైసిపిలో వుండి ఈ ఆక్రమణలకు పాల్పడి వందల ఎకరాలను కాజేశాడని ఇప్పటికే జిల్లాలో కలెక్టర్, ఆర్డీఒల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సిపిఐ నాయకులు తెలిపారు. ఎంపిపి ఆక్రమించిన భూములపై తగు చర్యలు తీసుకుని గిరిజన రైతులకు తిరిగి వారి భూములు వారికి చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. రామకృష్ణతో పాటు సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, కార్యవర్గసభ్యులు మాజీ ఎంఎల్‌సి ఎల్.విల్సన్ కలిసి ముఖ్యమంత్రిని కోరారు.

## పిఠాపురం బహిరంగ సభను జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న జనసేన నాయకులు

**కదిరి, మార్చి 12 ప్రభాతవార్త**

జనసేన పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కాకినాడ జిల్లా పిఠాపురంలో ఈ నెల 14న నిర్వహించే మహా సభను కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో మహా సభకు సంబంధించి ఛలో పిటాపురం పోస్టర్లను విడుదలచేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చలపతి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, చక్కా రమణ, అంజిబాబు, రాజేంద్ర ప్రసాద్, అరవింద్, గణేష్‌నాయక్, రంగరాజు, శివశంకర్‌లు పాల్గొన్నారు.

## నడింపల్లిలో పోలీసులు పల్లె నిద్ర



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అప్‌గ్రేడ్ సిఐ నిరంజన్‌రెడ్డి

**కదిరి, మార్చి 12 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలంలోని నడింపల్లి గ్రామంలో రూరల్ సిఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ..సైబర్ మోసాలు, రోడ్డు భద్రత, మిస్సింగ్ కేసులు, ఇటీవల కాలంలో చోటు చేసుకున్న గొలుసు దొంగతనాలు, మహిళల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి వీధిలోనూ పెద్ద పెద్ద భవనాలు ఉన్న చోట తప్పనిసరిగా నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటరాముడు, లోకేష్, రవూఫ్, రవిలు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, మార్చి 12 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలో బుధవారం వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సర్కిల్‌లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్గం

**నల్లచెరువు, మార్చి 12 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామపంచాయతీ లో నీలి వాండ్లపల్లి చెందిన నడిమిగొర్ల నాగరాజు తమ గొర్రెలకు మేత కోసం. నాలుగు ట్రాక్టర్లు 1,50,000 వ్యయంతో అప్పుచేసి శనిగ కట్టి కొని గడ్డివామి నిలువ చేసుకున్నాడు . బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివామికి నిప్పు అంటించడంతో. తమ పశువులకు పస్తు ఉండే పరిస్థితి ఏర్పడు తుందని కన్నీరు కారుస్తూ ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నాడు



దగ్ధమైన గడ్డివామిని పరిశీలిస్తున్న పంచాయతీ సెక్రెటరీ ముబారక్

## విద్యార్థులకు అట్టలు,పెన్నులు పంపిణీ



విద్యార్థులకు విద్యా సామాగ్రిని వితరణ చేస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, మార్చి 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గివిపల్లి 10వ తరగతి విద్యార్థులకు అట్టలు, పెన్నులు, పెన్ ప్యాకెట్లు వితరణ చేసిన భాజపా నాయకులు షేక్ సమీవుల్లా ఎన్‌పి కుంట కస్తూరిబా, గివిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికీ అట్టలు, పెన్నులు, పెన్ ప్యాకెట్లు పంచిపెట్టి అందరూ ధైర్యంగా పరీక్షలు రాయాలని, ఎవరూ అధైర్యపడొద్దని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ సమీవుల్లా చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం ఒక స్థాయికి ఎదిగిన తరువాత తల్లిదండ్రులలో పాటు పుట్టిన ఊరిని, చదువుకున్న పాఠశాలను, చదువుచెప్పిన గురువులను, ముఖ్యంగా మనం ఈ స్థాయికి ఎదగడానికి సహకరించిన సమాజం గురించి ఆలోచించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, బిజెపి నాయకులు షేక్ ఇంతియాజ్, నాగార్జున నాయుడు, షేక్ మహబూబ్ బాషా, లీ షమీవుల్లా, టిడిపి రాహుల్ పాల్గొన్నారు.

## చలో పుట్టపర్తి ఫీజు పోరు



ఫీజు పోరు కార్యక్రమానికి బయలుదేరిన మొండెం రవికుమార్ రెడ్డి

**నల్లచెరువు మార్చి 12 ప్రభత వార్త.**

కదిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త బిఎస్ మక్బూల్ బాషా అదేనుసరం నల్లచేరవు మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి అద్వర్యం లో ఫీజు పోరు కార్యక్రమానికి భారీగా తరలి వస్తున్న జనారికం. మండల పరిధిలో 13 పంచాయితీలలో ఉండే వైసిపి కుటుంబం సభ్యులు తరలివచ్చి నల్లచెరువు బస్టాండ్ కూడలి నందు వైఎస్ఆర్ విగ్రానికి పూలమాల అర్పించి అక్కడ నుంచి ఫీజు పోరు కార్యక్రమంకి పుట్టపర్తి కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కి పెద్ద ఎత్తున సాగారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి. పో రెడ్డి వెంకటరెడ్డి. ఆదిమూర్తి. హైటెక్ రమణ. సద్దపల్లి రఫీ. మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి. అక్బర్. రెడ్డప్ప. మహేశ్వర్ రెడ్డి. కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిని తల్లి పేరు మీద మొక్క నాటి సంరక్షించాలి

మండల విద్యాధికారి శ్రీమతి వాణిదేవి



మొక్కలు అందజేస్తున్న దృశ్యం

**శెట్టూరు, మార్చి 12 ప్రభాతవార్త**

శెట్టూరు మండలం లక్ష్యం పల్లి గ్రామం నందు జిల్లా పరిషత్ పాఠశాల లో తల్లి పేరు మీద మొక్క నాటుదాం (ఏక్ పెడ్ మాకీ నామ్) కార్యక్రమంను కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని సుంకర నవని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శెట్టూరు మండల విద్యాధికారి శ్రీమతి వాణిదేవి గారు పాల్గొని పాఠశాల విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాటిని చెట్లగా ఎదగడానికి ఎంతో కృషి చేయాలని ఇలా చేయడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ప్రకృతి పరిరక్షణ వారిమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం యం . సిరాజుద్దీన్ ఉపాధ్యాయులు శ్రీమతి సునీత,ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి. ప్రిసిల్లా, ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటీర్ కే .మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణలు

**అనంతపురం మార్చి 12 ప్రభాతవార్త**



జెండా ఎగురావేస్తున్న నాయకులు

ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ కాలనీలలో జెండా ఆవిష్కరణలు జరిగాయని జిల్లా అధ్యక్షులు శ్యామలమ్మ, చంద్రికలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరా నగర్, గనే నాయక్ నగర్,మల్లు స్వరాజ్యం కాలనీలలో ఆవిష్కరణలు జరిగాయి. రాష్ట్ర నాయకులు సావిత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐద్వా 1981 సంవత్సరం మార్చి 12వ తేదీన ఏర్పడిందని, రాష్ట్రవ్యాప్తంగా మహిళల సమస్యలు తెలుసుకుని రాజీలేని పోరాటం చేస్తున్నదని అన్నారు. ఈ 44 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలపై మహిళల పక్షాన నిలబడిందని, మహిళలపై హత్యలు, అత్యాచారాలు, పసి పిల్లలపై మానభంగాలు, గృహహింస, మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాలు, దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని అన్నారు. శ్యామలమ్మ మాట్లాడుతూ ఈ ఈ ప్రజలపై అనేక భారాలతో సతమతమవుతున్నన్నారు. ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు కావటానికి ఆందోళనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు చంద్రిక, అశ్విని, నగర నాయకురాలు ఫిర్యాది, భాగ్యమ్మ, సునంద, రేణుక, సునీత, పార్వతి, నూర్జహాన్, శంషాద్, కుమారి, రాధా, ఎస్ నూరిబహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

**అమడగూరు, మార్చి 12 ప్రభాతవార్త**



శ్రీనివాసులు

అమడగూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్‌లో ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి కోర్సులు వున్నాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 10వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒసి, బిసి, ఈడబ్ల్యుఎస్‌లకు 200 రూపాయలు, ఎస్‌సి, ఎస్‌టిలకు 150 రూపాయలు దరఖాస్తు రుసుము వుంటుందన్నారు. 10వ తరగతి మార్కులు మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు ఆదర్శ పాఠశాలలో సంప్రదించాలని ఆయన తెలియచేశారు.

